# ప్రజాజ్యోతి
## ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం | 11 | మార్చి | 2025 | పేజీలు: 7


## కలెక్టరేట్‌లో ఇఫ్తార్ విందు



2

### అనుమానాస్పద స్థితిలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో

# విద్యార్థిని మృతి

**అనుమానాలు ఉన్నాయి .. బాలిక తల్లిదండ్రులు**

**పాటశాల నుంచి తల్లి దండ్రుల బయటకు పంపిన పోలీసులు**

**బాలిక మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆస్పత్రికి**

**కేసునమోదు చేసి దర్యాప్తు జ రు పుతున్న ఇచ్చోడ పోలీసు లు**





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 10, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం కేంద్రంలోని స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చి క్రం లాలిత్య (14)ఆదివారం రా త్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. స్థానికుల కథ నం ప్రకారం బజార్ హత్నూర్ మండలం లోని మోర్కండి గ్రా మానికి చెందిన లాలిత్య ఎప్ప టిలాగే తోటి విద్యార్థినీలతో కలిసి భోజనం చేసి ప డుకుం ది. తెల్లవారి సోమవారం ఉద యం అందరూ విద్యార్థినీ లు బయటకు వచ్చి రోజువారి కా ర్యక్రమాలలో అందరూ కనిపిం చగా లాలిత్య కనిపించక పోవ డంతో ఉపాధ్యాయులు తోటి విద్యార్థినీలను ఆరా తీశారు. గదిలోకి వెళ్ళి చూడగా విద్యా ర్థిని లాలిత్య నోటి నుంచి నుర గలు రావడం, ఎలాంటి కదలిక లేక పోవడం తో కంగారు పడ్డ పాటశాల సిబ్బంది వెంటనే వి ద్యార్థి ని ఏమాత్రం పలకడం లేదని, మృతి చెందిందని స్థాని క పోలీసులకు, బాలిక తల్లిదం డ్రులుకు సమాచారం అందిం చారు. వెంటనే ఆ బాలిక తల్లి దండ్రులు పాటశాలకు చేరు కొని బోరున విలపించారు. త మ బాలిక మృతి పై అనుమానాలు ..మిగతా 2లో



### చివరి ఆయకట్టు వరకు

# సాగునీరు అందించాలి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 10 (ప్రజా జ్యోతి):** వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, వ్యవసాయ సాగులో చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ రాహుల్ బొజ్జలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి వ్యవసాయ సాగులో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వేసవికాలంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించి పంట సాగు కొరకు నీటిని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వచ్చే 15 రోజులలో ప్రాజెక్టుల పరిధిలో లోతట్టు ప్రాంతాల వరకు వ్యవసాయ సాగుకు నీటిని అందించేందుకు ప్రణాళికబద్ధంగా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బోర్ వెల్, బావుల ఆధారిత పంటలకు సంబంధించి రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా తగు చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ భూములలో తేమ కలిగి ఉండే విధంగా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ..మిగతా 2లో

### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన

# అఖిల్ మహాజన్ ఐపిఎస్

**నూతన ఆలోచనలు, నూతన విధానాలతో జిల్లా పోలీసుల కార్యచరణ**

**నూతన పద్ధతులతో పోలీసు లను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి**

**సరిహద్దు లో అసాంఘిక కార్య కలాపాలు జరగకుండా మరిం త కట్టుదిట్టం**

**శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమ స్యలపై ప్రత్యేక దృష్టి**

**సంఘ విద్రోహశక్తుల కట్టడి**

**నూతన ఎస్పీకి జిల్లా పోలీసు అధికారులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికి ఆహ్వానం**



ఆదిలాబాద్ బ్యూరో మార్చి 10, (ప్రజా జ్యోతి) సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో ఆది లాబాద్ జిల్లాకు నూతనంగా విచ్చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బాధ్యతలను స్వీక రించారు.మొదటగా పోలీసుల గౌరవ ..మిగతా 2లో



# నారీ రత్న అవార్డు అందుకున్న ఎర్రవల్లి మెర్సీ రాణి

**రామకృష్ణాపూర్, మార్చి 10(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవన్ని పురస్కరించుకొని విజయవాడ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో పలు రంగాలలో సేవలు అందించిన 100 మంది మహిళలకు నారీ రత్న 2025 ఉమెన్ ఆఫ్ ఎక్స్ లెన్స్ అవార్డు ఎంపిక చేయడం జరిగింది.ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణనికి చెందిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చైర్పర్సన్ ఎర్రవెల్లి ..మిగతా 2లో

## అనుమానాస్పద స్థితిలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని మృతి

మొదటి పేజీ తరువాయి...

ఉన్నాయని తల్లిదండ్రు లు ఆరోపించారు. ఈ విష యం తెలుసుకున్న స్థానిక సిఐ బీమేష్ పోలీసుల తో కలిసి పా టశాల కు చేరు కొని పాటశాల గది వద్ద ఉన్న బాలిక తల్లిదం డ్రులను, ఇతరు లను అక్కడి నుంచి బయటకు పంపించా రు. అనంతరం బాలిక మృతదే హాన్ని పోస్టు మార్టం నిమిత్తం బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. బిడ్డ చిక్రం లాలిత్య మృతి పై తమకు అనుమానం ఉందని, విచారణ జరిపించా లని బాలిక తండ్రి చిక్రం రాజేష్ అన్నారు. సంబంధిత అధికా రులు బాలిక మృతి పై ఎలాం టి సమాధానం ఇవ్వక పోవ డం తో బాలిక తల్లిదండ్రులు పాఠశాల ముందు కొద్ది సేపు బైఠాయించడంతో పక్కనే ఇం టర్మీడియట్ పరీక్షలకు అం త రాయం జరిగుతుందని బా విం చి పాఠశాల ప్రధానోపాధ్యా యులు పోలీసులకు సమాచా రం అందించడంతో అక్కడి నుండి బాలిక తల్లిదండ్రుల ను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు స్థానిక ఎస్సై తిరు పతి కేసు నమోదు చేసి దర్యా ప్తు చేపడుతున్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి

మొదటి పేజీ తరువాయి...

ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు లేకుండా నాణ్యమైన విద్యుత్ను అందించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఒకే రకమైన పంట సాగుతో భూసారం తగ్గే అవకాశం ఉంటుందని, వాణిజ్య, కూరగాయలు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్ పంట సాగును చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు లేవని, పంట సాగుకు అవసరమైన నీటిని అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై తక్షణమే స్పందించాలని, సమస్యల పరిష్కరిస్తూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై అనుకూల వార్తా కథనాలు సైతం ప్రజల్లోకి వెళ్ళే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని%జూ% ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల ద్వారా పంట సాగులో చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించేందుకు సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పంటల సాగులో వ్యవసాయ, వ్యవసాయ విస్తరణాధికారులతో రైతులకు అవసరమైన మెళకువలు అందిస్తూ పంట సాగును ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎ.డి. శ్రీనివాస్, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆటల పోటీలు

**రామకృష్ణాపూర్, మార్చి 10(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉదయం 10 గంటల నుండి ఠాగూర్ స్టేడియం నందు క్యాతనపల్లి మున్సిపాలిటీ మెప్మా విభాగం ద్వారా పట్టణ మహిళలకు పలు రకాల ఆటల పోటీలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించబడునని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

# చేతికొచ్చిన పంటను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే

### రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 10, (ప్రజా జ్యోతి)** చేతికొచ్చిన పంటను కాపాడ డం రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సర ఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సాగునీటి విషయంలో అసత్య ప్రచారాలు ఎక్కువ అవుతున్నా యని, ఈ విషయంలో నీటిపా రుదల శాఖాధికారులు క్షేత్ర స్థా యిలో పర్యటిస్తూ వాస్తవాల ను ప్రజలకు వివరించాలని సూచించారు.సోమవారం సా యంత్రం డాక్టర్ బి ఆర్ అంబె డ్కర్ సచివాలయం నుండి స హచర మంత్రి తుమ్మల నాగే శ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కా ర్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర వ్యవసాయ శాఖా కార్యదర్శి రఘునందన్ రావు టి ఎస్ ఎ స్ పి.డి.సి.ఎల్ సి.యం.డి ముషారఫ్ తదితరులతో కలసి రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలె క్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పి లు, వ్యవసాయ శాఖాధికా రు లు ,విద్యుత్ శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ రబీ సీజన్ పంట మరో 15 రోజుల్లో చేతికి రానున్నందున ఆయా జిల్లాల అధికారులు స మన్వయంతో కలసి క్షేత్ర స్థా యిలో పర్యటిస్తూ రైతాంగానికి తోడ్పాటు నందించాలని ఆయ న సూచించారు. యాసంగి పం టకు సాగు నీరు చివరి ఆయక ట్టు వరకు అందించేందుకు నీటి పారుదల శాఖాధికారులు చ ర్యలు తీసుకోవాలని సూచిం చారు. విద్యుత్ సరఫరాలో ఇప్పటి వరకు ఎటువంటి అ వాంతరాలు లేవని అన్నారు. వ్యవసాయ శాఖామంత్రి తు మ్మల నాగేశ్వరరావు మాట్లా డుతూ, క్షేత్ర స్థాయిలో నిజ ని జాలు తెలుసుకోకుండా పంట నష్టం గురించి జరుగుతున్న ప్ర చారం సత్య దూరమన్నారు. ఇటువంటి విషయంలో అధి కారులు తక్షణమే రంగంలోకి దిగి నివారణ చర్యలు చేపట్టా లన్నారు.ప్రభుత్వ ప్రధాన కా ర్యదర్శి శాంతికుమారి మాట్లా డుతూ ప్రభుత్వ ఆదేశానుసా రం రబీ పంట విషయంలో ప్ర భుత్వ యంత్రాంగాన్ని ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేస్తూనే వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా సమగ్ర సమాచారం తెప్పిస్తు న్నామన్నారు.ఇందులో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అద నపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆ ర్ డి ఓ వినోద్ కుమార్, సం బంధిత అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఇఫ్తార్ విందు

### పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఆదిలాబాద్ బ్యూరో మార్చి 10, (ప్రజా జ్యోతి) సోమవారం కలెక్టరేట్ సమావే శ మందిరంలో సివిల్ సప్లై అ ధికారి వహీద్ ఖాన్ ఆధ్వర్యం లో చేసిన ఇఫ్తార్ విందు ఏర్పా టు చేశారు. ఇందులో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ రంజాన్ మాసంలో నియ మ నిష్టలతో ముస్లిం సోదరు లు కఠిన ఉపవాస వ్రతం ఆచ రించి అల్లా కృపకు పాత్రులవు తారని అన్నారు. రంజాన్ మా సంలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు చేపట్టా లని, అన్ని మౌళిక వసతులు కల్పించాలని సంబంధిత అధి కారులకు సూచించారు.ఇఫ్తార్ విందులో అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, ఆర్ డి ఓ వినోద్ కు మార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నారీ రత్న అవార్డు అందుకున్న ఎర్రవల్లి మెర్సీ రాణి

మొదటి పేజీ తరువాయి...

మెర్సీ రాణి క్లాసికల్, ఫోక్ డాన్స్ నందు నారి రత్న అవార్డును ఆశీస్సు స్టూడియో విజయవాడలో అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మెర్సీ రాణి మాట్లాడుతూ పిల్లలకు మెరుగైన సమాజ శ్రేయస్సు కోసం వారిలో ప్రేరణ కలిగించే విధంగా నిరంతరం పాటు పాడడం జరుగుతుందని తెలిపారు.సమీక్ష అర్ట్స్ అకాడమీ లో చదువుతోపాటు వివిధ రంగాల్లోకి ముందుకు తీసుకెళ్తూ నేషనల్ ఇంటర్నేషనల్ లెవెల్స్ వరకు పిల్లలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమాండ ప్రతాప్ కుమార్, అంతర్జాతీయ సమన్వయ కర్త జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, రాష్ట్ర మహిళ జిల్లా అధ్యక్షురాలు కట్ల భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన

**జైనూర్ మార్చ్ 10 (ప్రజా జ్యోతి)** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ శ్రీ ప్రభాకర్ రావు గారి పర్యవేక్షణలో జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరీ కోలం గూడ గ్రామం లో పోలీస్ కళాబృందం వారు నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్, గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జైనూర్ సి. ఐ రమేష్ గారు మాట్లాడుతూ... సైబర్ నేరాలు ఇటీవల విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్‌కి పిర్యాదు చేయాలని కోరారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అన్నిహాగ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోందని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని, తల్లి తండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమస్య వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలుపాలన్నారు, లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ రమేష్ గారు, పోలీస్ కళా బృందం సభ్యులు రాం చందర్ , రోహిత్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రజిత, సంఘవి , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అఖిల్ మహాజన్ ఐపిఎస్

మొదటి పేజీ తరువాయి...

వందనాన్ని స్వీకరించి, ప్రస్తుత కరీంనగర్ సిపి గౌస్ ఆ లం వద్ద నుండి ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ బాధ్యతలను స్వీక రించారు. ఈ సందర్భంగాజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎ స్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఉ న్నందున సరిహద్దు పై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అసాం ఘిక కార్యకలాపాలు జరగకుం డా కట్టడి చేస్తామని తెలియజే శారు. అదేవిధంగా జిల్లా వ్యా ప్తంగా క్రిమినల్ యాక్టివిటీస్ లేకుండా నేరాలను నియంత్రిం చడం, శాంతి భద్రతల పరిరక్ష ణ ప్రధాన ధ్యేయం అని తెలి పారు. జిల్లాలో గంజాయి, మా దకద్రవ్యాల పై ప్రత్యేక దృష్టి సారించి గంజాయి పండించ డం, వాడకం లాంటి వాటిని మరింత పటిష్టంగా నియంత్రి స్థామని తెలిపారు. రౌడీలు, గ్యాంగ్ స్టర్లు లేకుండా హిస్టరీ షీట్లను ఏర్పాటు చేసి ప్రతిరో జు వారిని పర్యవేక్షిస్తూ నియం త్రిస్తామని తెలియజేశారు. ప ట్టణంలోని ట్రాఫిక్ సమస్యపై, జిల్లాలో ఎలాంటి సంఘవిద్రో హశక్తుల సమస్యలు తలెత్త కుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షి స్తామని తెలియజేశారు. ప్రజ లు పోలీసులు మీడియా మి త్రులు అందరూ కలిసికట్టుగా ఆదిలాబాద్ జిల్లా ఉన్నత స్థా నానికి ఎదిగేలా కృషి చేయా లని పిలుపునిచ్చారు. ఈ కా ర్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్రావు, డీఎస్పీలు పో తారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, హసీ బుల్లా, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సి బ్బంది తదితరులు జిల్లా ఎస్పీ కి ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు.

# సావిత్రి బాయి పూలే సేవలు మరువలేనివి





## బహుజన నాయకులు

**వాంకిడి, మార్చ్ 10( ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. సావిత్రి బాయి పూలే సేవలు భారతీయ సమాజం మరువలేనివి మాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్నులే,బారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ లు అన్నారు. నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసి,కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేసిన ధీర వనిత అని అన్నారు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.

### మరణించే వరకు సేవ

1896-97లో సంభవించిన తీవ్ర కరువు, ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ఈ పరిస్థితుల్లో కరువు ప్రాంతాల్లోని దళితులు, పేదల కోసం జోలెపట్టి విరాళాలు సేకరించి అందించారు. ప్లేగు వ్యాధి సోకిన పేదలకు దగ్గరుండి సేవలందించారు. 1890వ దశకంలో ప్లేగు వ్యాధి బారినపడిన పిల్లల కోసం వైద్య శిబిరాలు నిర్వహించింది. దుర్భరమైన కరువు పరిస్థితుల్లో కూడా రోజుకు 2 వేల మంది పిల్లలకు భోజనాలు పెట్టించింది. ప్లేగు వ్యాధి సోకిన మాంగ్ లాంటి దళిత కులాలకి చెందిన దళిత చిన్నపిల్లలని తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడింది. చివరికి ఆ ప్లేగు వ్యాధే ఆమెకి సోకి మార్చి 10, 1897 లో మరణించింది. ఆమె దత్తపుత్రుడు యశ్వంత్ అంత్యక్రియలు జరిపించాడు. సావిత్రి బాయి జయంతిని భారతదేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నాము. 1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలా బిళ్ళను విడుదల చేసింది. పూణే విశ్వవిద్యాలయానికి సావిత్రిబాయి పేరు పెట్టారు.కార్యక్రమంలో మాలి సంఘం జిల్లా అధ్యక్షులు మెంగాజి, ఎస్ఎస్ డి జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్,వాంకిడి ఎస్ ఐ ప్రశాంత్ ,బౌద్ధ మహా సభ జిల్లా ఉపాధ్యక్షులు వినేష్,మండల బౌద్ధ మహా సభ అధ్యక్షులు జయరాం,సమాజ అధ్యక్షులు విలాస్, రాజేంద్ర ప్రసాద్,మండల మాలి సంఘం అధ్యక్షుడు బాబు రావు,మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు,విజయ్ ఉప్రే, రోషన్, అరుణ్, శివాజీ, ప్రతాప్ ఇంద్రజిత్, రమేష్, రాజేశ్వర్ దుర్గం మనోజ్, జాడే రమేష్, దుర్గం చింటూ, బల్వంత్,భీమ్ రావు,నాగ్ సేన్, దివాజీ,తదితరులు పాల్గొన్నారు.

### అన్నం పరబ్రహ్మ స్వరూపం

# అన్నిదాల కంటే-అన్నదానం గొప్పది




**బెల్లంపల్లి, మార్చి 10(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం సోమవారం రోజున కురగాయల మర్కెట్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ సాన తిరుపతి, ముదం నారాయణ ,తనుగుల లక్ష్మి-సమ్మయ్య దంపతులు,సుంకరి పెద్ద శంకర్ జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యుల పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 319వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, మేడిపల్లి రమేష్,,యం డి యుసుఫ్,చెందుపట్ల లింగమూర్తి,అడ్డూరి దుర్గప్రసాద్,కేశబొయిన రఘు,సల్లూరి రామకృష్ణ పాల్గొన్నారు.



## భూ తగాదాల సమస్యలను పరిష్కరించు కోవాలి

**బెల్లంపల్లి, మార్చి 10(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి పట్టణ, మండల పరిధిలోని భూతగాదాల సమస్యలను పరిష్కరించుకోవాలని తహశీల్దార్ జ్యోష్ణ తెలిపారు. సోమవారం బెల్లంపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూతగాదాల సమస్యల పరిష్కార కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ దేవయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, తాళ్ల గురజాల ఎస్సై రమేష్ తో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోపు సమస్యను పరిష్కరించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.



## బుగ్గ దేవాలయంలో అన్నదానం

**బెల్లంపల్లి, మార్చి 10(ప్రజా జ్యోతి)** బెల్లంపల్లి మండలం లోని కన్నాల గ్రామపంచాయతీ శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు సుకరి రాజేశం, రాజేశ్వరి దంపతుల సహకారంతో భక్తులకు భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, శ్రీరాములు, డైరెక్టర్లు మురుకూరి బాల కృష్ణ, జిల్లపల్లి స్వరూప, మెట్ల చంద్రయ్య, గోపి పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కౌటాల, ప్రేరణ అవగాహన కార్యక్రమం

### భేటీ బచావో బేటి పడావో కార్యక్రమము ప్రారంభించబడి

**కౌటాల :మార్చి 10(ప్రజా జ్యోతి)** కౌటాల మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కౌటాల ప్రేరణ అవగాహనా కార్యక్రమం, భేటీ బచావో భేటీ పడవో కార్యక్రమము, నిర్వహించడం జరిగింది. 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహిస్తున్నటువంటి అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో బాలికల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నటువంటి ఈ అవగాహన కార్యక్రమంలో నేడు 160 విద్యార్థినిలు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ఈ కార్యక్రమంలో ఎలాంటి అవకాశాలు కల్పిస్తున్నారు అన్న విషయాలను తెలుసుకున్నారు చైల్డ్ మ్యారేజ్ ను వద్దు అన్న విషయాలను మన జీవితంలో మహిళా సాధికారికత మెదక్ గర్ల్ బాలిక సాధికారికత సాధించాలి అని అంటే ఎలా చదువుకోవాలి గోల్డ్ సెట్టింగ్ ఎలా చేసుకోవాలి దాన్ని ఎలా సాధించాలి అన్న విషయాలు ఎగ్జామినేషన్స్ ఎగ్జామ్స్ ఎగ్జామినేషన్స్ అంటే ఏమిటి వాటి తట్టుకొని ఎగ్జామ్స్ ఎలా రాయాలి అన్న విషయాలను ఈ కార్యక్రమాన్ని మోటివేటర్ మామిడాల తిరుపతయ్య ఇక్కడ నిర్వహించడం జరిగింది. విద్యార్థినిల నుండి మంచి స్పందన అనేది వచ్చింది ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు జిల్లా పాలనాధికారికి మహిళా సాధికారికత మిషన్ కు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నారు.





## పోలీస్ కమిషనర్‌నీ మర్యాదపూర్వకంగా కలసిన జిల్లా కలెక్టర్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 10 (ప్రజా జ్యోతి):** సాధారణ బదిలీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా నీ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పలు విషయాలపై ఇరువురు చర్చించారు.



## భూ సమస్యలపై-శాంతి భద్రతలపై ప్రత్యేక ప్రజావాణి

**బెల్లంపల్లి, మార్చి 10(ప్రజాజ్యోతి)** భూసమస్యలపై శాంతిభద్రత లపై ప్రత్యేక ప్రజావాణిని రెండవ సోమవారం నాలుగో సోమవారం తాండూర్ తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు అందులో భాగంగా సోమవారం తాండూర్ మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి పి శ్రీనివాస్ మాదారం ఎస్సై సౌజన్య రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎజాజోద్దీన్ లు విద్యార్థులు స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ సమస్యలు కానీ శాంతిభద్రతల సమస్యలు ఏమున్నా తమ దృష్టికి తీసుకొని వస్తే వాటి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తామని తెలియజేశారు.



## సింగరేణి దొంగలను పట్టుకున్న పోలీసులు

**బెల్లంపల్లి, మార్చి 10(ప్రజాజ్యోతి)** తాండూరు//8 జనవరి 2025 రోజున గోలేటి వర్క్ షాప్ నుండి విలువైన ఇత్తడి వస్తువులు దొంగతనమైనట్లు సింగరేణి సంస్థకు చెందిన ఎస్ ఎన్ పి సి అధికారులు మాదారం పోలీస్ స్టేషన్లో 18 ఫిబ్రవరి 2025 రోజునా ఫిర్యాదు చేశారు ఈరోజు ఉదయం తాండూర్ మండల కేంద్రంలోని జాతీయ రహదారి నయరా పెట్రోల్ బంక్ ముందర తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార్ స్వామితో పాటు మాదారం ఎస్సై సౌజన్య సిబ్బందితో వెహికిల్స్ చెక్ చేస్తుండగా బ్రాస్ ఐటమ్స్ ను రెండు పాత వాహనాలపై అనుమానాస్పదంగా తీసుకొని వెళ్తున్న నలుగురిని విచారించగా గోలేటి వర్క్ షాప్ లో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని వారి వద్ద నుండి ఆరు లక్షల ఇరవై వేల రూపాయల గల బ్రాస్ ఐటమ్స్ ను స్వాధీన పరుచుకున్నామని దొంగతనానికి పాల్పడ్డవారు మోతే రాజయ్య విద్యానగర్ మందమరి , మోతే నరసయ్య విద్యానగర్ మందమరి , పస్తం మధు విద్యానగర్ మందమరి , మోతే తిరుపతి విద్యానగర్ మందమరిగా గుర్తించామని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి తెలిపారు ...

# మహిళలను సత్కరించిన గుంట శ్రీశైలం





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 10 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా మందమరి పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ లో సునార్కర్ రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా వివిధ రంగాలలో పనిచేసే పలువురు మహిళలను ముఖ్య అతిథిగా పాల్గొన్న మంచిర్యాల జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుంట శ్రీశైలం సత్కరించారు. ఈ సందర్భంగా గుంట శ్రీశైలం మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కొరకు సావిత్రిబాయి పూలే చేసిన కృషి మరువలేనిది అని సావిత్రిబాయి పూలే కు మరొకరు సాటి రారని అన్నారు.1848 జనవరి 1 వ తేదీన పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాల ప్రారంభించి మహిళల అభ్యున్నతి కొరకు పునాది వేశారని గుర్తు చేశారు. కుల మతాలకు అతీతంగా ఆమె చేసిన పోరాటం ఎప్పటికీ మరువలేనిది అని, సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా చేసుకుని మహిళలు రానున్న రోజులలో మరింత అభివృద్ధి పథంలో నడవాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాగిడి రామిరెడ్డి,కత్తి రమేష్, విద్యార్థిని విద్యార్థులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లోనూ మహిళలదే విశేషమైన స్థానం

### మహిళలు క్రీడా పోటీలలో పాల్గొని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి.. కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్10 (ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లా కేంద్రం సమీపంలో కొండాపూర్ లో గల నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీలో జిల్లా యువజన సర్వీసులు, క్రిడల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రీడా పోటీల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి మహిళ తన సామర్థ్యాన్ని ప్రదర్శించి విజయాలను సాధించాలన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో మాహిళలు సమాన హక్కులు పొందాలని, క్రీడల్లోనూ వారిది విశేషమైన స్థానం అని అన్నారు. ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేందుకు క్రీడలు ఎంతో మేలు చేస్తాయని, మహిళా శక్తిని అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే లక్ష్యంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్ మహిళలతో కలిసి చెస్, క్యారం, టెన్నిస్ ఆటలను ఆడారు. వివిధ క్రీడా విభాగాల్లో అధిక సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమణ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, మహిళలు, నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్స్ నందకుమార్, పోతన్న, కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఓ మహిళా జర నీ ఆరోగ్యం జాగ్రత్త

### ఆరోగ్యంపై మహిళలందరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి .. కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్10 ,(ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి, అలాగే వారి సంక్షేమాన్ని మెరుగుపరచడానికి వైద్య శిబిరం ఎంతో సహాయపడుతుందని కలెక్టర్ అన్నారు. బీపీ, కంటి, రక్తపరీక్షలు, వైద్య సేవలు అందించడం మహిళా ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణలో కీలకమైనవని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మహిళల సాధారణ ఆరోగ్య సమస్యలను





ముందుగానే గుర్తించి, అవసరమైన చికిత్సలను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వైద్యులు కలెక్టర్ కు బిపి, రక్త పరీక్షలు నిర్వహించారు.అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ మహిళా శక్తి క్యాంటీన్లో వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టి స్టాల్ కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు అశోక్ కుమార్, శంకరయ్య, డి పి ఆర్ ఓ విష్ణువర్ధన్, డిసిఎచ్ ఎస్ డా. బి సురేష్, ఏవో సూర్యారావు, అధికారులు, సిబ్బంది తదితరులు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి





## కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్10 ,(ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, భూ సంబంధిత, అటవీ, వ్యవసాయం, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, పెన్షన్, రేషన్ కార్డులు వంటి దరఖాస్తులను పరిష్కరించాలని ప్రజలు అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాలశక్తి కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతుంది -కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మార్చ్10 ,(ప్రజాజ్యోతి).** జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బాలశక్తి కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో బాలశక్తి కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన స్మార్ట్ విజన్ కంటి హాస్పిటల్ డాక్టర్ జి హర్షవర్ధన్ రెడ్డి అందించిన వాహనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహోన్నతమైన బాలశక్తి కార్యక్రమానికి ఈ వాహనం, విద్యార్థుల సంక్షేమానికి, ఆరోగ్య సంరక్షణకు, విద్యా ప్రోత్సాహానికి మరింత తోడ్పాటుగా నిలుస్తుందనే నమ్మకం ఉందని అన్నారు. ఈ సేవా కార్యక్రమానికి తగిన విధంగా సహకారం అందించిన దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాహనాన్ని సమర్థవంతంగా వినియోగించి, విద్యార్థులకు విద్యా, వైద్యం, ఆర్థిక అక్షరాస్యత వంటి మెరుగైన నైపుణ్యాలు, అవకాశాలు, శిక్షణలు, అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ పి. రామారావు, డిఎం అండ్ ఎచ్ ఓ డా. రాజేందర్, డిఆర్ డిఓ విజయలక్ష్మి, విద్యా, వైద్య శాఖ అధికారులు, ఎంఈ ఓలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# నిత్యావసర సరుకులు పంపిణీ

**మందమర్రి, మార్చి 10 (ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలోని యూత్ ఫార్ సొసైటీ సంఘం ఆధ్వర్యంలో బియం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. దీపక్ నగర్ కేంద్రంగా నివసిస్తున్న నిరుపేద వడ్లూరి శంకర్, విజయ లక్ష్మి కుటుంబానికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయబరపు కిరణ్, సురేందర్, ఓజ్జు గణేష్, చోటు, మహేష్, అనివేశ్, చింటూ, కిరణ్, శరత్ కుమార్, షారుకు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి కారణమైన వ్యక్తికి జైలు శిక్ష

**మందమర్రి, మార్చి 10 (ప్రజాజ్యోతి): మందమర్రి అజాగ్రత్తగా వాహనం నడిపినందుకు లారీ డ్రైవర్‌కు సంవత్సరంనార పాటు జైలు శిక్ష ఎనిమిది వేల రూపాయలు జరిమానా. పట్టణంలోని నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి పై 2016లో జరిగిన రాడ్డు ప్రమాదంలో జక్కని శ్రీధర్ అనే కానిస్టేబుల్ మృతి చెందారు. నాటి ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ సుధాకర్ రెడ్డికి సోమవారం జిల్లా మొదటి అదనపు జడ్జ్ శిక్ష విధించినట్లు పట్టణ పోలీస్ అధికారి ప్రకటన ద్వారా తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నేర నిరూపణలో సాక్షులను ప్రవేశపెట్టడం వరకు ఎంతగానో శ్రమించిన పోలీస్ సిబ్బందిని మంచిర్యాల డీసీపీ అభినందించారు.**

# వసతి గృహంలో బాలిక మృతి





**విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**అవస్థల నడుమ ఆశ్రమ పాఠశాలలు**

**సౌకర్యాలు నిల్లు సమస్యలు ఫుల్లు**

**వసతి గృహాల పట్ల ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం**

**గిరిజన బాలిక చిక్రం లాలిత్య కుటుంబానికి న్యాయం చేయాలి**

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**బోథ్, మార్చి 10 (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండల కేంద్రంలోని స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చిక్రం లాలిత్య అనే విద్యార్థిని ఆదివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. దీంతో పోస్టుమార్టం నిమిత్తం సోమవారం బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హుటాహుటిన బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్షం వల్లే మరో ఆదివాసీ బిడ్డ చక్రం లాలిత్య మృతి చెందినట్లు లాలిత్య బజార్హత్నూర్ మండలం లోని మోర□ండి గ్రామానికి చెందిన చిక్రం రాజేష్ కూతురు అనుమానాస్పదంగా మృతి చెందడం పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ. అక్కడ సంబధిత అధికారులను కుటుంబ సభ్యులు ప్రశ్నించగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధితురాలి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలి అని అన్నారు. ప్రభుత్వనికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తదానంతరం తక్షణసాయంగా అంత్యక్రియలకు ఎమ్మెల్యే 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ముఖ్యంగా ఆశ్రమ పాఠశాలల పట్ల ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తుందని, ఇప్పటికైనా ప్రభుత్వం వసతి గృహాలలో పూర్తిస్థాయిలో సౌకర్యాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఏ పాఠశాలకు వెళ్లిన సమస్యలే కనిపిస్తున్నాయని వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఏదేమైనా అండగా ఉంటానని అవసరమైతే అసెంబ్లీలో ప్రస్తావిస్తానని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

## ప్రజావాణి కి 90 దరఖాస్తులు.. జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 10,( ప్రజా జ్యోతి)** ప్రజా వాణి లో వచ్చిన దరఖా స్తులను పరిశీ లించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా వాణి లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి , ఆర్డీఓ వినోద్ కుమార్ వివిధ మండ లాల నుంచి వచ్చిన దరఖాస్తు దారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి 90 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీ లించి అర్జీదారుని సమస్యను పరిష్కరించాలని అన్నారు. గ్రీవెన్స్ లో జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు





## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 10, (ప్రజా జ్యోతి)** గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్య లు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజె క్టు అధికారి ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. సోమ వారం ఉట్నూర్ ఐటీడీఏ కా ర్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చి న ప్రజల సమస్యల అర్జీలను ఆమె స్వీకరించారు. ఉట్నూర్ మండలం లక్కారం గ్రామానికి చెందిన అశోక్ లోన్ సౌకర్యం కలిపించాలని,సిర్పూర్%ళి%యు %రి%మండలం పండి గ్రామానికి చెం దిన శ్యాంరావ్ తనకి బోరుబా వి, విద్యుత్ మంజూరు చేయా లని, ఇచోడా మండలం దుబా ర్ పేట్ గ్రామానికి చెందిన వని త తనకి ఏదైనా ఉద్యోగం క ల్పించాలని కోరారు. పింఛన్, రెండుపడక గదుల ఇండ్లు, స్వ యం ఉపాధి పథకాల మంజూ రు, వ్యవసాయ, రెవెన్యూ శా ఖలకు సంబంధించిన సమ స్యలు పరిష్కరించాలని ప్రజ లు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పీవో సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రజా వాణిలో ఎపిఓ ఏపీజీ మేశ్రం మనోహర్,ఈ ఈ తానాజీ, ఏఓ దామోదర్ స్వామి , మేనే జర్ శ్యామల, డిపిఓ ప్రవీణ్, జేడీఎం నాగభూషణం , అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళల పాత్ర కీలకమైనది

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 10, (ప్రజా జ్యోతి)** కుటుంబాన్ని తీర్చి దిద్దడం నుంచి దేశాన్ని పాలించే వరకు మహిళల పాత్ర కీలక మైనద ని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త పేర్కొన్నారు. సోమవారం కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం గా ఐటిడిఏ మహిళ ఉద్యోగు లకు ప్రాజెక్ట్ అధికారి కుశ్బుగు ప్త శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ప్రస్తుత సమాజంలో మహి ళలు సామాజికంగా ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని, దేశ ప్రథమ పౌరురాలి స్థానంతో పాటు ముఖ్య మంత్రులు, మంత్రు లు, ఐఎఎస్, ఐపీఎస్, ఆర్మీ, నేవి, ఎయిర్ ఫోర్స్, శాస్త్రవేత్త లుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. మహిళలు సాధి స్తున్న విజయాలకు గుర్తింపు నిచ్చి వారిని మరింత ప్రోత్స హించాలన్నారు. మహిళలకు ఆత్మస్థైర్యమే గొప్ప ఆయుధ మని పేర్కొన్నారు. ఐటీడీఏ కార్యాలయానికి సేవ లందిం చిన మహిళా ఉద్యోగులకు లంచ్ బాక్స్ లు బహుమానం గా అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఐటిడిఏ మహిళ ఉద్యో గులు పాల్గొన్నారు.



## ఇచ్చోడ బాలికల ఆశ్రమ పాఠశాల బాలిక మృతిపై విచారణ

### పోస్ట్ మార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెల్లడి

### ఐటిడిఎం ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 10, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ ఆ శ్రమ పాఠశాలలో సోమవారం బాలిక మృతి చెందిన సంఘ టన పై దర్యాప్తు చేసినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్త వెల్లడించారు. దర్యప్తులో తేలిన విషయాలను ఆమె పత్రికలకు విడుదల చేశారు. 9 న అందరు విద్యార్థి నీలు లాగే మృతి చెందిన బాలి క కూడ ఉదయం, మధ్యా హ్నం, రాత్రి కూడ భోజనం చేసిన పిదప సూపర్ విజన్ తరగతులకు హాజరు కావడం జరిగిందని, అనంతరం మరో 40 మంది విద్యార్థి నిలతో మొ దటి అంతస్తులో గల డార్మెటరి లో పడుకోవడం జరిగిందని, ఆ గదిలో ఏఎన్ఎం కూడా నిద్రించడం జరిగిందని, మృతి చెందిన బాలికకు ఇంతకు పూ ర్వము ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవని పేర్కొన్నా రు. గత 7 న ఆర్ బి ఎస్ కె బృందం వారు ఇచ్చోడ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం ని ర్వహించడం జరిగిందని, అ ప్పుడు కూడ బాలికకు ఎటు వంటి అనారోగ్య సమస్యలు లేవని పేర్కొన్నారు.విద్యార్థి ని యొక్క రక్త పరీక్ష లో కూడ హీమోగ్లోబిన్ 10 గ్రాములు ఉన్నట్లు తేలిందని, కాని విద్యా ర్థిని 9వ తేదీ రాత్రి నిద్రపోయి 10వ తేది ఉదయం అందరు మేల్కొనే సమయానికి నిద్ర నుండి మేల్కోక పోవడం తో తోటి విద్యార్థినులు, ఏఎన్ఎం, ప్రధానోపాధ్యాయులకు సమా చారం అందించారని, తదుపరి ప్రధానోపాధ్యాయులు విద్యార్థి నిని గమనించి మరణించిందని నిర్ధారించి , విద్యార్థిని తల్లి దం డ్రలకు, పోలీసులకి సమాచా రం ఇవ్వడం జరిగిందని అన్నా రు. తదుపరి పోస్ట్ మార్టం ని మిత్తం (క్రమ్యూనిటి హెల్త్ సెం టర్) హాస్పటల్ బోథ్ కు పం పించడం జరిగిందని వివరిం చారు. డాక్టర్ల ప్రాథమిక అభి ప్రాయం ప్రకారం విద్యార్థిని శ్వా సకోస సంబంధిత సమస్య వ లన మృతి చెంది ఉండవచ్చని తెలిపారని అన్నారు. ఈ పోస్ట్ మార్టమ్ రిపోర్ట్ వచ్చిన తరు వాత పూర్తి వివరములు తెలి యడం జరుగుతుందని ఐటి డిఎ పిఓ ఖుష్బూ గుప్తా తెలి పారు.



## గిరిజన బాలిక చిక్రం లాలిత్య కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంతో పోరాటం చేస్తాం

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 10, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ గిరిజన ఆశ్రమ పాఠ శాలలో అనుమానాస్పద స్థితి లో మృతి చెందిన గిరిజన బా లిక కుటుంబానికి న్యాయం జ రిగే వరకూ పోరాటం చేస్తామ ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ హెచ్చరించారు. ఇచ్చోడ మండలం కేంద్రంలోని స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశా లలో 9వ తరగతి చదువుతు న్న చిక్రం లాలిత్య ఆదివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా సోమవారం పోస్టుమార్టం నిమిత్తం బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా రు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హుట హుటిన బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి కు టుంబ సభ్యులను పరామర్శిం చారు. అనంతరం మీడి యా తో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ల క్షం వల్లే మరో ఆదివాసీ బిడ్డ చి క్రం లాలిత్య( మోర□ండి గ్రామం బజార్హత్నూర్ మండలం చిక్రం రాజేష్ కూతురు ) మృతి చెం దింది అని అన్నారు. అక్కడ సంబంధిత అధికారులను కు టుంబ సభ్యులు ప్రశ్నించగా ని ర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని బోథ్ ఎమ్మెల్యే దృష్టికి తీ సుకురాగా ఈ సంఘటనపై స మగ్ర దర్యాప్తు చేపట్టి బాధిత బాలి కుటుంబ సభ్యులకు న్యా యం చేయాలి అని ప్రభుత్వా నికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ డిమాండ్ చేశారు. అనం తరం అంత్యక్రియలకు తక్షణ సహాయం కింద 10 వేల రూపా యలు ఆర్థిక సాయం అందిం చారు.





# కలిసి కట్టుగా సిరికొండ మండల అభివృద్ధి

### బోథ్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**సిరికొండ మార్చి 10 (ప్రజా జ్యోతి)** కలిసి కట్టుగా సిరికొండ మండలం ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం కోసం కృషి చేస్తామని బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్, ఖానాపూర్ ఎమ్మె ల్యే వెడ్మ భోజ్జు పటేల్ లు స్ప ష్టం చేశారు. సోమవారం సిరి కొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఖానాపూర్ ఎమ్మె ల్యే వెడ్మ భోజ్జు పటేల్ లు కలిసి పలు అ భివృద్ధి పనులకు శంకుస్థాపన లు చేశారు. సిరికొండ మండల కేంద్రంలో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ, ప్రై మరీ హెల్త్ సెంటర్, సీసీ రోడ్డు నిర్మా ణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ప లు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి న అనంతరం ఏర్పా టు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పార్టీ లు వేరైనా అభివృద్ధి లో రాజీ పడకుండా అభివృద్ధి పరుస్తామని, త్వర లో ఇచ్చోడ నుంచి సిరికొండ మీదుగా ఇంద్రవెల్లి వరకు డబు ల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్య క్రమంలో సిరికొండ మండల అధికారులు, కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీల నాయకులు పా ల్గొన్నారు.

## డిల్లీ డిఎపిఆర్‌జి కార్యదర్శులకు బ్లాక్ అభివృద్ధిని వివరించిన జిల్లా కలెక్టర్



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 10, (ప్రజా జ్యోతి)** సోమవారం ఢిల్లీ నుంచి డిఎ పిఆర్ జి అదనపు కార్యదర్శు లు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా బ్లాక్ లో అమలు చేసిన చర్యలు , ముఖ్య విజ యాలను ప్రతి అంశాన్ని స్క్రీ నింగ్ కమిటీకి సమర్పించారు. అదిలాబాద్ జిల్లా నార్నూర్ బ్లాక్ ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రో గ్రామ్ (ఎబిపి) కేటగిరీలో ప్రధా నమంత్రి ప్రశస్తి అవార్డులు – 2024 రెండో రౌండ్‌కు ఎంపికైన సందర్భంగా సోమవారం ఢిల్లీ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఎన్ ఐ సి నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని బ్లాక్‌లో అమలు చేసిన ముఖ్యమైన కార్యక్రమా లు, ముఖ్య విజయాలను ప్యా నెల్‌కు సమర్పించారు. దేశ వ్యాప్తంగా 500 బ్లాక్స్ లోంచి కేవలం 30 టాప్ బ్లాక్స్ మాత్ర మే ఎంపిక య్యాయని అన్నా రు.



## దేశదారు విక్రేతకు రూ.లక్ష జరిమానా

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 10, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని బెల్సారి రాం పూర్ గ్రామానికి చెందిన సురేఖ అనే మహిళా దేశదారు విక్ర యించడంతో గతంలో అదిలా బాద్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ పో లీసులు కేసు నమోదు చేసి తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. అయినను సదరు మ హిళ తన ప్రవర్తనను మార్చుకో లేక తిరిగి దేశి దారు విక్రయం కేసులో పట్టుబడడం తో భీం పూర్ తహసిల్దార్ సదరు మ హిళకు లక్ష రూపాయల జరి మానా విధించారు. తహ సిల్దా ర్ ఆదేశాల మేరకు ప్రొహిబిష న్, ఎక్సైజ్ స్టేషన్ ఆదిలాబాద్ వారు సదరు ఆదేశాలను అమ లు చేసి సురేఖ చే లక్ష రూపా యలను ఛాలనా ద్వారా ప్రభు త్వానికి జమ చేసినట్లు ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. విజేందర్ తెలిపారు. ఎవ రైనా దేశిదారు, నాటు సారా వి క్రయం తదితర చట్ట వ్యతిరేక చర్యలు చేపడితే లక్ష రూపా యల జరిమానాతో పాటు పిడి యాక్ట్ లు కూడా నమోదు చే స్తామని ఇన్స్పెక్టర్ తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో.. శబరి ఆలయ వార్షికోత్సవం

### శ్రద్ధగా శబరిమాత పల్లకి ఊరేగింపు కొట బిలో ఘనంగా పూజలు శబరిమాత 13వ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**బోథ్, మార్చి 10 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని కొట బి గ్రామంలో సోమవారం శబరి మాత 13 వ ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. అనంతరం పల్లకి ఊరేగింపు సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు ముఖ్యంగా నృత్యం చేసి భక్తులకు ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భక్తి మార్గంలవర్చుకొని భక్తి శ్రద్ధలతో మెలగడం వల్ల మనసుకు ప్రశాంతత లభిస్తుంది అని అన్నారు. అలాగే యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి భక్తి మార్గాన్ని అలవర్చుకోవాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా అల్లకొండ పోతన్న

**బోథ్, మార్చి 10 (ప్రజా జ్యోతి)** బోథ్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా అల్లకొండ పోతన్న సోమవారం ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని పాడిఖానాలో గ్రామంలోని 38 కులాల సభ్యులు సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అల్లకొండ పోతన్న, బూస రాము, పాలిక్ చంద్ర మోహన్ లు అధ్యక్ష పదవికి పోటీ పడ్డారు. ఎన్నికల్లో అల్లకొండ పోతన్న విజయం సాధించారు. కాగా ప్రధాన కార్యదర్శిగా సాయినాథ్ గౌడ్, కోశాధికారిగా రాయిపెల్లి రమాకాంత్ తో పాటు ఐదుగురిని ఉపాధ్యక్షులుగా, పలువురిని కార్యవర్గ సభ్యులుగా, సలహాదారులుగా ఎన్నుకున్నారు.



## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టిక్కెట్ కేటాయింపులో ఆదిలాబాద్‌కు కాంగ్రెస్ మొండి చేయి

### నిరాశలో జిల్లా నేతలు





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 10, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా కాం గ్రెస్ పార్టీ నేతలకు మరో సారి షాక్ తగిలింది. అధిష్ఠానం మ రోసారి షాక్ ఇచ్చింది. గత అ సెంబ్లీ ఎన్నికల అధిక ఎమ్మెల్యే స్థానాలు కైవసం చేసుకోవాలని పట్టుదలతో పని చేశారు. అధి కంగా శ్రమించారు. అయినప్ప టికీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 10 ఎమ్మెల్యే స్థానా ల నుంచి తూర్పు జిల్లాలో 3, పశ్చిమ జిల్లాలో కేవలం ఒకే ఒక ఎమ్మెల్యే స్థానంతో సరి పెట్టు కోవాల్సివచ్చింది. అనంతరం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ను అధికంగా కష్టపడిన కాంగ్రె స్ పార్టీ నేతలకు ఏ మాత్రం ఫ లితం దక్క లేకపోయింది. చివ రికి ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల స్థానము తప్ప కుండా కైవసం చేసుకు టామని పట్టుబట్టారు. అయి నా నిరాశ ఎదురైంది. అయితే ఇటీవలే పదవీ కాలం ముగిసి న 5 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల్లో ఆదిలాబాద్ జిల్లా కు ఒక స్థానం తప్ప కుండా కేటా యిస్తారు అని ఎంతో ఆశతో ఎదురు చూశారు. జిల్లాలో సీని యర్ నేతలు తమకు ఒక ఎ మ్మెల్సీ టికెట్ కేటాయిస్తారు అని ఎదురు చూస్తూనే పైరవీ లు కూడా చేశారు. ముఖ్యంగా గత పార్లమెంటు ఎన్నికల్లో చి వరి వరకు పోరాడి, శ్రమించి గె లుపు టంచుకు చేరుకొని ఓట మి చవి చూసిన ఆత్రం సుగు ణ జిల్లా ఇన్చార్జి మంత్రి సీత క్క తో కలిసి తీవ్ర స్థాయిలో ప్ర యత్నాలు చేశారు. గత అసెం బ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ తరపున పోరా డేం దుకు టికెట్ కోసం తీవ్రంగా ప్ర యత్నించి టికెట్ దక్కక పోవ డం తో పార్టీ పై తీవ్ర అసంతృ ప్తి వ్యక్తం చేసి పార్టీని వీడేందు కు ప్రయత్నించి న నరేష్ జాద వ్ ను అదిష్టానం పెద్దలు బుజ్జ గించి భవిష్యత్తులో తప్పకుం డా అవకాశం కలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు అధిష్ఠానం పెద్దల పై నమ్మకం తో పార్టీ వీడకుండా మరింత పటిష్టం చేయడం కోసం నరేష్ జాదవ్ విశేష కృషి చేశారు. గత పట్ట భద్రుల ఎ మ్మెల్సీ టికెట్ కోసం ఎదురు చూశారు. అది దక్కలేదు. ఇటీ వలే కాళీ గా ఏర్పడి న ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టి క్కెట్ కోసం నరేష్ జాదవ్ ప్రయత్నించారు. ఉమ్మడి జిల్లాలో మరికొంతమంది నేతలు కూడా ఎమ్మెల్సీ స్థానం కోసం తీవ్ర ప్రయత్నాలు జరి పారు. అయినప్పటికీ ఉమ్మడి జిల్లాలో ఏ ఒక్కరికి కూడా కాం గ్రెస్ పార్టీ అధిష్ఠానం అవకాశం కల్పించలేక పోయింది.